
మనం
కడప | అన్నమయ్య

## నిన్నటి జిల్లా కలెక్టరేట్... నేడు కేవలం ఆర్‌డీఓ కార్యాలయం..!


భవనం అదే... బోర్డు మారింది; కానీ రాయచోటి హృదయంలో పడిన గాయం మాత్రం ఇంకా మానలేదు.. రాయచోటి ఆత్మగౌరవం కార్చిన కన్నీరు మాత్రం ఇంకా ఆరలేదు.. జిల్లా కేంద్రం కోల్పోయిన లోటును దేనితోనూ సరిచేయలేం..మీరు తగ్గించింది రాయచోటి స్థాయిని కాద రాయచోటి ప్రజల ఆత్మగౌరవాన్ని తగ్గించారన్న బాధను మర్చిపోలేం..! ప్రజల మనసుల్లో కలెక్టరేట్ జ్ఞాపకాలు ఇప్పటికీ సజీవంగానే ఉన్నాయి..







## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీలో తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్‌రాజు




రాజంపేట మనంన్యూస్ జూన్ 1

ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా కృషి చేస్తున్నామని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. సోమవారం నాడు రాజంపేట పట్టణం ఈడిగ పాలెం వార్డు 2,5 నందు పర్యటిస్తూ "పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ " పంపిణీ కార్యక్రమానికి సచివాలయ సిబ్బంది/ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి శ్రీ చమర్తి జగన్ మోహన్ రాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.


ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ ప్రజల ప్రయోజనాల నిమిత్తం కూటమి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను,అభివృద్ధి పనులను ప్రజలకు జగన్ మోహన్ రాజు వివరించారు.






అదేవిధంగా ఆయన మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరిని ఆదుకుంటుందని చమర్తి తెలియజేశారు. అంతకుముందు పలువురు లబ్ధిదారుల ఇండ్ల వద్దకే వెళ్లి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకుని స్వయంగా చమర్తి జగన్ మోహన్ రాజు పెన్షన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ ప్రతి నెల ఇలా పండుగ వాతావరణంలో పెన్షన్ పంపిణీ చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు,నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు గార్లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు/ పార్లమెంట్ అధికార ప్రతినిధి దొంతం శివప్రసాద్/ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చంగల్ రాయుడు / క్లస్టర్ ఇంచార్జ్ కొల్లి రెడ్డయ్య నాయుడు/ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తుపాకుల అశోక్/కౌన్సిలర్ రాజేష్/ప్రముఖ డాక్టర్ నవీన్ చంద్ర/మాజీ కౌన్సిలర్ మనుబోలు వెంకటేశ్వర్లు/యూనిట్ ఇంచార్జ్ మహమ్మద్ అలీ/ లస్సి బాలాజీ/ ఎద్దులపల్లి బాలాజీ నాయుడు/ వార్డు అధ్యక్షులు భరత్/ జానీ బాషా/కేశవ / కరీముల్లా/సన్నప్పనేని బాలాజీ/సచివాలయ సిబ్బంది/పలువురు పార్టీ ముఖ్య నాయకులు పెన్షన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



## రెడ్డివారి పల్లి వైయస్సార్ కాలనీలో మౌలిక వసతులు కల్పించండి

### ఎమ్మార్వో అమర్నాథ్‌కు వినతిపత్రం అందజేసిన సిఐటియు నాయకులు



రైల్వే కోడూరు, జూన్ 01, మనం న్యూస్

తిరుపతి జిల్లా రైల్వే కోడూరు మండల పరిధిలోని రెడ్డివారిపల్లి వైఎస్సార్ కాలనీలో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకోవాలని మండల తాసిల్దార్ కోనేటి అమర్నాథ్ కు సోమవారం స్థానిక తహసీల్దార్ ఆఫీస్ నందు సిఐటియు మండల కార్యదర్శి జాన్ ప్రసాద్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన అనంతరం జాన్ ప్రసాద్ మాట్లాడుతూ రైల్వే కోడూరు మండల పరిధిలోని రెడ్డివారిపల్లి వైఎస్సార్ కాలనీలో సుమారు 1200 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. అయితే కాలనీ ఏర్పడి చాలా సంవత్సరాలు గడిచినా ఇప్పటికీ ప్రజలు అనేక మౌలిక సదుపాయాల సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాలనీలో సరైన రహదారులు లేకపోవడం వల్ల ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రధాన రహదారి నుండి కాలనీలోకి వెళ్లే మార్గంలో వీధి దీపాలు లేకపోవడంతో రాత్రి సమయంలో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. అదేవిధంగా మంచినీటి సౌకర్యం సక్రమంగా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

కాలనీలో నివసిస్తున్న ప్రజలకు సంబంధించి స్మశానవాటిక వంటి ప్రాథమిక అవసరాలు కూడా అందుబాటులో లేకపోవడం అత్యంత బాధాకరం. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేందుకు అత్యవసరంగా రోడ్లు, వీధి దీపాలు, మంచినీటి సౌకర్యం మరియు ఇతర మౌలిక వసతులు కల్పించాల్సిన అవసరం ఉంది. కావున పై సమస్యలను పరిశీలించి తక్షణ చర్యలు తీసుకొని రెడ్డివారిపల్లి వైఎస్సార్ కాలనీ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించవలసిందిగా సిఐటియు తరఫున వినమ్రంగా కోరుతున్నాము. ఎమ్మార్వో తక్షణమే స్పందించి రెండు రోజుల్లో వీధి బల్బులను ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సిఐటియు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ రాజశేఖర్, బండారు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## పార్కింగ్ స్థలంలో పార్కింగ్ చేసుకోవాలి

పొద్దుటూరు జూన్ 1 మనం న్యూస్:

ప్రొద్దుటూరులో ట్రాఫిక్ సమస్యల దృష్ట్యా హోమాస్ పేటలో సెంటర్ పార్కింగ్ మూసివేసినట్లు ట్రాఫిక్ సిఐ సురేష్‌రెడ్డి తెలిపారు. హోమస్ పేటకు పనినిమిత్తం వచ్చే ప్రజలు మున్సిపల్ కాంప్లెక్స్,మడూరు కాలువపై ఏర్పాటుచేసిన పార్కింగ్‌స్థలంలో పార్కింగ్ చేసుకోవాలని ఆయన ప్రజలకు తెలియజేశారు. తొందరలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రజలకు పార్కింగ్ ఇబ్బందులు లేకుండా చూస్తామని ఆయన అన్నారు.




## అంబరాన్నింటిన ప్రజా సేవకుడు రాజుకుంట నరసింహా జన్మదిన వేడుకలు

### గ్రామ గ్రామాన హోరెత్తిన రాజుకుంట నరసింహా జన్మదిన వేడుకలు
### పుట్టినరోజు సందర్భంగా రైల్వేకోడూరు అన్న క్యాంటీన్లో పేద ప్రజలకు ఉదయం, మధ్యాహ్నం అన్నదానం



చిట్వేలి జూన్ 1 మనం న్యూస్ ప్రతినిధి: మండల పరిధిలోని గ్రామ గ్రామాన ప్రజా సేవకుడు రాజుకుంట నరసింహా జన్మదిన వేడుకలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా జూన్ 1న సోమవారం మండలంలోని రాజుకుంట గ్రామానికి చెందిన రైల్వేకోడూరు నియోజకవర్గ టిడిపి నాయకులు, మాజీ సర్పంచ్ రాజుకుంట నరసింహా జన్మదినం సందర్భంగా ఆయన అభిమానులు పండగ వాతావరణంలా ఆయన పుట్టినరోజు వేడుకలను జరుపుకున్నారు. రైల్వేకోడూరు లోని అన్న క్యాంటీన్ నందు సోమవారం పేద ప్రజలకు ఉదయం, మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని వారి అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఆయన అభిమానులు మాట్లాడుతూ రాజుకుంట నరసింహ ప్రజల మనిషని, ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ప్రజలు ఆపదలో ఉన్నప్పుడు నేనున్నానంటూ వారికి ధైర్యాన్ని ఇస్తూ ముందుకు సాగుతున్నారని, ఎవరైనా సరే ఆయనకు ఫోన్ చేస్తే వెంటనే ఫోన్ ఎత్తి సమస్యలను తెలుసుకునే గొప్ప నాయకుడు అని అన్నారు. ఇటువంటి వ్యక్తి రైల్వేకోడూరు నియోజకవర్గంలో, మరి ముఖ్యంగా చిట్వేలీ మండల నివాసి అవడం మాకు ఎంత సంతోషంగా ఉందని వారి అభిమానులు తెలియజేశారు. రాజుకుంట నరసింహ ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో, సంతోషంగా ఉండాలని ఆయన కోసం మేము ఎల్లప్పుడు సేవకులుగా ఉంటామని ఆయన వెంట నడిచిన ప్రతి కార్యకర్తను, నాయకుడిని గుర్తించి వారికి పార్టీ తరపున అభినందనలు తెలిపారు. సాయంత్రం వారి అభిమానులు పలు గ్రామాల్లో ఆయనకు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.







# భారీ వర్షానికి ఉధృతంగా ప్రవహించిన పుల్లేరు వంక

ముద్దనూరు, జూన్, 01, (మనం న్యూస్): మండల పరిధిలోని ముద్దనూరు – పులివెందుల ప్రధాన జాతీయ రహదారి లోని పుల్లేరు వంక ఆదివారం అర్ధరాత్రి కురిసిన వర్షం ధాటికి పొంగి పొర్లి ఉధృతంగా ప్రవహించడంతో రహదారిలో ప్రయాణించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. స్థానిక సీఐ నగేష్ బాబు, తహసిల్దార్ ఎండి అలీ ఖాన్ ఘటనా స్థలానికి చేరుకొని వాహనదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టి ఉధృతి తగ్గేంతవరకు వాహనదారులు ప్రయాణించకుండా అటువైపు, ఇటువైపు నిలిపి ఎటువంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా చర్యలు చేపట్టి వర్షపు నీరు ఉధృతి తగ్గిన అనంతరం యుద్ధ ప్రతిపాదికన రహదారిని ఏర్పాటు చేసి వాహనాల రాకపోకలకు అనుమతి ఇచ్చారు. ముద్దనూరు,బి కొత్తపల్లి వరకు నాలుగు లైన్ల రహదారి నిర్మాణ చర్యలు జరుగుతుండడంతో వంకలో నూతన బ్రిడ్జి ఏర్పాటు చేస్తున్నడంతో రహదారి కాంట్రాక్టర్ తాత్కాలిక రహదారిని నిర్మించడంతో ఆ రహదారి పూర్తిగా వర్షందాటికి తెగిపోవడంతో ప్రయాణికులు తీవ్రఅసౌకర్యాలు ఎదుర్కొన్నారు

# ర్యాలీలు, బహిరంగసభలకు ముందస్తు అనుమతులు తప్పనిసరి: సీఐ



ముద్దనూరు, జూన్, 01, (మనం న్యూస్) : మండల పరిధిలో నేటి నుంచి 30వ తేదీ వరకు పోలీస్ ఆక్ట్ అమలులో ఉంటుందని జమ్మలమడుగు డిఎస్పి వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు సీఐ నగేష్ బాబు పత్రికా ప్రకటన ద్వారా సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శాంతిభద్రతల దృష్ట్యా మండల ప్రజలు గ్రామాలలో, పట్టణంలో ముందస్తు అనుమతులు లేకుండా ర్యాలీలు, ధర్నాలు, బహిరంగసభలు, ఊరేగింపు కార్యక్రమాలు బాణసంచా పేల్చడం వంటి తదితర కార్యక్రమాలు చేపట్టడానికి ఈ చట్టం అమలులో ఉన్నప్పుడు నిర్వహించకూడదని, స్థానిక పోలీసులను సంప్రదించి ముందస్తు అనుమతులు పొందాలని వివరించారు. ఎవరైనా చట్టాన్ని అతిక్రమించి కార్యక్రమాలు నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

# శాంతి భద్రతలను పరిరక్షించాలి

## ఒంటిమిట్ట సీఐను కలిసిన కుప్పాల వెంకటసుబ్బయ్య



సిద్ధవటం జూన్ 1(మనం న్యూస్) : సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఏపీ పంచాయతీ రాజ్ ఛాంబర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కుప్పాల వెంకటసుబ్బయ్య అన్నారు. సోమవారం ఒంటిమిట్ట పోలీస్ స్టేషన్‌లో సీఐ వెంకటేశ్వర్లును కుప్పాల వెంకటసుబ్బయ్య మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి పలు స్థానిక సమస్యలు, ప్రజా భద్రతకు సంబంధించిన అంశాలపై చర్చించారు.

ఈ సందర్భంగా వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ గ్రామాల్లో శాంతియుత వాతావరణం కొనసాగేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. యువత చట్టవ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనల గురించి వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. సీఐ మాట్లాడుతూ ప్రజల భద్రతకు పోలీసులు ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్నారని, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజల సహకారం ఎంతో అవసరమని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీసు శాఖ ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కృష్ణయ్య, బాలకృష్ణ పాల్గొన్నారు.

# ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ



ప్రొద్దుటూరు జూన్ 1 మనం న్యూస్: స్థానిక 13వ వార్డులో నిర్వహించిన ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో ఏపీ స్టేట్ షేక్ కార్పొరేషన్ డెవలప్‌మెంట్ చైర్మన్ డా. వి.ఎస్.ముక్తియార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు త్వరలో విడుదల చేయనున్న కొత్త పెన్షన్ల కోసం అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలియచేశారు.

# స్కూల్, ఆయాల మండల నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

## ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి హాజరు



రైల్వే కోడూరు, జూన్ 01, మనం న్యూస్

తిరుపతి జిల్లా రైల్వే కోడూరు మండల పరిధిలో సోమవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో స్కూల్ ఆయా కార్మికుల జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశానికి ఏఐటీయూసీ రైల్వే కోడూరు నియోజకవర్గ నాయకులు కామ్రేడ్ పైనం విష్ణు శివజ్యోతి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ తిరుపతి జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ చంద్రశేఖర్ రెడ్డి, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కా. గంగాధరంలు హాజరై నూతన కమిటీ ఎన్నికను పర్యవేక్షించారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ నాయకులు మురళి చైతన్య సరోజమ్మ స్కూల్ ఆయా కార్మికులు పాల్గొన్నారు.

**నూతనంగా ఎన్నికైన రైల్వే కోడూరు మండల కమిటీ – 11 మంది ఆఫీస్ బేరర్స్:**

అధ్యక్షులు:కమలమ్మ,ప్రధాన కార్యదర్శి గంగాదేవి, కోశాధికారి: సుబ్బరత్నమ్మ,ఉపాధ్యక్షులు, సహాయ కార్యదర్శులు 8 మంది ఎన్నికయ్యారు.

ఈ సందర్భంగా తిరుపతి ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి గంగాధరం లు మాట్లాడుతూ స్కూల్ ఆయా కార్మికుల ప్రధాన డిమాండ్లను వివరించారు. దేశవ్యాప్తంగా కనీస వేతనం రూ. 26,000 ఇవ్వాలని పోరాడుతుంటే, స్కూల్ ఆయా కార్మికులకు కేవలం రూ. 6,000/- చెల్లిస్తున్నారు. కనీసం నెలకు రూ. 15,000/- జీతం ఇవ్వాలి,జుూ×, గ్రాఖీ సౌకర్యం కల్పించాలి,రెండు జతల యూనిఫాంగా ఇవ్వాలి,అన్ని స్కూళ్లకు క్లీనింగ్ స్టేషనరీని ప్రభుత్వమే తప్పనిసరిగా సరఫరా చేయాలి,ఐజూూ గారి సంతకంతో కూడిన గుర్తింపు కార్డులులి ఇవ్వాలి,ఉపాధికి రక్షణ కల్పించాలి, ఉద్యోగ భద్రత కల్పించాలి,ప్రతి నెల కనీసం రెండు పని రోజుల సెలవు ఇవ్వాలి,గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి. ఈ డిమాండ్ల సాధన కోసం ఏఐటీయూసీకి అనుబంధంగా ఉన్న ఏపీ స్కూల్ ఆయా కార్మిక సంఘం రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటాలు సాగిస్తుందని తెలిపారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను కలిసి సమస్యలపై చర్చించి, జీతాల పెంపు కోసం ప్రయత్నం చేస్తామని అన్నారు. అందుకు కార్మిక వర్గం కదిలి పోరాటాలకు రావాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో ఏఐటీయూసీ నాయకులు పోకూరు మురళి, తుమ్మల చైతన్య, నంద్యాల సరోజనమ్మ, యూనియన్ నాయకులు కమలమ్మ, గంగాదేవి, సుబ్బరత్నమ్మ మరియు స్కూల్ ఆయా కార్మికులు పాల్గొన్నారు.


# జేఈఈ అడ్వాన్స్‌డ్-2026లో అఖిల భారత 28వ ర్యాంకు సాధించిన సిద్ధవటం విద్యార్థి




సిద్ధవటం, జూన్ 1(మనం న్యూస్): జేఈఈ అడ్వాన్స్‌డ్–2026 ఫలితాల్లో సిద్ధవటం పట్టణానికి చెందిన ప్రతిభావంతుడు ముక్కర సాకేత్ అఖిల భారత స్థాయిలో 28వ ర్యాంకు సాధించి అరుదైన ఘనతను అందుకున్నాడు. ఈ అద్భుత విజయంతో సిద్ధవటం ప్రాంతం గర్వపడేలా చేశాడు. సాకేత్ తన ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాల విద్యను సిద్ధవటం శ్రీ భారతి హైస్కూల్ లో అభ్యసించాడు. చిన్ననాటి నుంచే క్రమశిక్షణ, పట్టుదల, లక్ష్యసాధన పట్ల అంకితభావంతో చదువులో రాణిస్తూ ఈ అత్యున్నత విజయాన్ని సాధించాడు. సాకేత్ తల్లిదండ్రులు వంతాటిపల్లి గ్రామానికి చెందిన డాక్టర్ ముక్కర వెంకట సుబ్బారెడ్డి మరియు ముక్కర నిర్మలాదేవి తన విజయానికి ప్రధాన ప్రేరణగా నిలిచారని తెలిపాడు. వారి నిరంతర ప్రోత్సాహం, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం, స్వీయ కృషి వల్లే ఈ స్థాయి ఫలితాన్ని సాధించగలిగానని పేర్కొన్నాడు. ఈ సందర్భంగా శ్రీ భారతి హైస్కూల్ యాజమాన్యం, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు స్థానిక ప్రముఖులు సాకేత్‌ను అభినందించారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థి జాతీయ స్థాయిలో అత్యుత్తమ ర్యాంకు సాధించడం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని వారు పేర్కొన్నారు.

సాకేత్ భవిష్యత్తులో భారతదేశంలోని ప్రతిష్ఠాత్మక ఐఐటీలో ప్రవేశం పొంది సాంకేతిక రంగంలో విశిష్ట సేవలు అందించాలని ఆకాంక్షిస్తున్నట్లు ఆ పాఠశాల ప్రతినిధి డాక్టర్ ముక్కర వెంకట్ సుబ్బారెడ్డి తెలిపారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీలో టిడిపి జాతీయ ఉపాధ్యక్షుడు హరిప్రసాద్






సిద్ధవటం జూన్ 1(మనం న్యూస్)

ఏపీ ప్రభుత్వం రాష్ట్ర ఖజానా లోటుగా ఉన్నా ఎన్నికల్లో చెప్పిన వాగ్దానాల మేరకు ప్రతినెలా సచివాలయ ఉద్యోగులచే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఒక పండుగ వాతావరణంలో అర్హులైన పెన్షన్ లబ్ధిదారులకు ఉదయం 7 గంటలకే అందించడం ఓ చారిత్రాత్మకమని, టిడిపి ప్రభుత్వం పేదల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందని టిడిపి జాతీయ ఉపాధ్యక్షుడు బాలిశెట్టి హరిప్రసాద్ అన్నారు. సోమవారం మండలంలోని బొగ్గడివారిపల్లె పంచాయతీ ఆకురోపల్లె ఎస్సీ కాలనీలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు సకాలంలో అందేలా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. మహిళలకు చట్టసభల్లో 33% కల్పించడం అభినందనీయమన్నారు. సంక్షేమం అభివృద్ధి కూటమి ప్రభుత్వానికే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీ రాజ్ ఛాంబర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కుప్పాల వెంకటసుబ్బయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కృష్ణయ్య, మహిళలు, వీఆర్వో రేణుక, తదితరులు పాల్గొన్నారు.

# బయోగ్యాస్ ప్లాంట్ల ఏర్పాట్ల పై పరిశీలనకు వచ్చిన సీఎస్ఐఆర్ ప్రతినిధుల బృందం



పుల్లంపేట జూన్ 1 మనం న్యూస్: తిరుపతి జిల్లా పుల్లంపేట మండల పరిధిలోని బాయ్స్ హాస్టల్ మరియు ఏపీ మోడల్ స్కూల్ హాస్టళ్లను సీఎస్ఐఆర్ .కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్. ప్రతినిధులు డా. సి. చంద్రశేఖర్, పి. రాజేశ్, అలాగే స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ హెచ్‌ఆర్‌డీ కన్సల్టెంట్లు మహేష్, రాజా సందర్శించారు. ఈ సందర్భంగా హాస్టళ్లలో ఉత్పత్తి అయ్యే సేంద్రీయ వ్యర్థాలను వినియోగించి బయోగ్యాస్ ప్లాంట్ల ఏర్పాటు సాధ్యాసాధ్యాలను పరిశీలించారు. వ్యర్థాల నిర్వహణతో పాటు పర్యావరణ పరిరక్షణ, ఇంధన పొదుపు లక్ష్యాలతో ఈ ప్రతిపాదనలను అధ్యయనం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంపీడీవో వై. శ్రీధర్ రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో సి. శ్రీనివాసులు, ఆర్‌డబ్ల్యూఎస్ అసిస్టెంట్ ఇంజనీర్ దినేష్, ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ లీల శ్రీహరి,పుతనవారిపల్లి కొత్తపేట పంచాయతీ కార్యదర్శులు జనార్ధన్ అరుణ, వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు, గర్ల్స్ హాస్టల్ వార్డెన్ సుమతి, బాయ్స్ హాస్టల్ వార్డెన్ కె. తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ పి.ఆర్.ఆధ్వర్యంలో వైసీపీ నాయకుల సమావేశం

ముద్దనూరు, జూన్, 01, (మనంన్యూస్ ): టిడిపి ప్రభుత్వం సార్వత్రిక ఎన్నికలలో నెగ్గడానికి అసత్యపు హామీలను చెప్పి ఏ సంక్షేమ పథకాలను అమలు చేయకుండా ప్రతిపక్షం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గత ఐదు సంవత్సరాలు అవినీతికి పాల్పడి రాష్ట్రంలో ఎటువంటి అభివృద్ధిని కొనసాగించ లేదని ప్రత్యేకంగా టిడిపి మహానాడు వేదికగా ప్రతి పచ్చ చొక్కా నాయకులకు అంటున్నారని సమావేశంలో వివరించారు. పచ్చ చొక్కా పార్టీకి వైయస్ జగన్ అంటే ఒక భయం ఏర్పడి, ఎన్టీఆర్ స్థాపించిన పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించుకోవాల్సింది పోయి, ప్రజలకు మనం ఎటువంటి అభివృద్ధి చేయలేదు మహానాడు కార్యక్రమంలో ఏమి చెప్పాల్సింది తెలియక వైసిపి పార్టీని టార్గెట్ చేసి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని సోమవారం స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయ భవనంలో ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి వైసిపి నాయకులు కార్యకర్తలు సమన్వయ సమావేశంలో అన్నారు. ప్రతి కార్యకర్త మన అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి సూచనల మేరకు ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు పరచకుండా నిర్లక్ష్యం వహిస్తుందని ప్రజల తరఫున మన పార్టీ ప్రశ్నించాల్సిన అవసరం ఉందని, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న సమావేశాలలో పాల్గొని ప్రభుత్వాన్ని నిలదీయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ సి మెంబర్ గిరిధర్ రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ శ్రీధర్ రెడ్డి, పుల్లయ్య, శ్రీనివాసులు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పుట్టినరోజు సందర్భంగా భగవద్గీత పిల్లలకు అన్నదానం



చిట్వేలి జూన్ 1 మనం న్యూస్ ప్రతినిధి: రైల్వేకోడూరుకు చెందిన రాధారపు విజయ్ నవ్య ల కుమార్తె రాధారపు గౌరీ పుట్టినరోజు సందర్భంగా సోమవారం సాయంత్రం మండల పరిధిలోనీ తిమ్మాయపాలెం, ఎం.రాచపల్లి గ్రామాలకు చెందిన భగవద్గీత విద్యార్థులకు రాచపల్లి లోని రామాలయం నందు అన్నదాన కార్యక్రమం వైభవంగా నిర్వహించడం జరిగింది. ముందుగా భగవద్గీత విద్యార్థినీ, విద్యార్థులు పుట్టినరోజు జరుపుకుంటున్న రాధారపు గౌరీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గురువు రామ్మోహన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పుట్టినరోజు, పెళ్లిరోజు వివిధ శుభకార్యాల నాడు, వర్ధంతిల నాడు భగవద్గీత విద్యార్థులకు ఒక పూట అన్నదానం నిర్వహిస్తే ఎంతో పుణ్యం లభిస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరూ కేకులకు ఇతర వస్తువులకు డబ్బులు వృధా చేసే బదులు ఒక్కపూట అన్నదానం నిర్వహిస్తే మహా పుణ్యమని ప్రతి ఒక్కరూ పలు శుభకార్యాల నాడు అన్నదానం కార్యక్రమం నిర్వహించే విధంగా ప్రజలు ఆలోచించాలని గురువు రామ్మోహన్ పిలుపునిచ్చారు.

